13 నుండి హర్ ఘర్ తిరంగా

కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



విశాఖపట్నం, జననేత న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 13 నుండి 15 వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు జిల్లాలోని ప్రతి ఇల్లు, వాణిజ్య సంస్థ, ప్రభుత్వ కార్యాలయాలపై మూడు రోజుల పాటు జాతీయ జెండాను ఆవిష్కరించాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేళ దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలు కేవలం ప్రేక్షకులుగా కాకుండా, ఈ దేశ నిర్మాణంలో తామూ భాగస్వాములమే అనే భావనతో స్వచ్ఛందంగా పాలుపంచుకునేలా ఈ ముందస్తు కార్యకలాపాలు ప్రభుత్వం రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మొక్కల నాటే కార్యక్రమం ఆగస్టు 14న అటవీ, ఉద్యానవన శాఖల సహకారంతో జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈనెల 14, 15 తేదీలలో ప్రభుత్వ భవనాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్లను జాతీయ రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, 'ఆలోచిద్దాం, ఆచరిద్దాం, వికసిత్ భారత్‌ను నిర్మిద్దాం' అనే నినాదంతో ముందుకు సాగాలని జిల్లా ప్రజలకు, అధికారులకు కలెక్టర్ పిలుపునిచ్చారు.